ఆంధ్ర పాఠకుల ఆహ్లాద వేదిక


# శ్రీకారం

వినూత్న మాసపత్రిక

YGR PUBLICATIONS
మార్చి, 98
రూ. 5-95

COMPLIMENTARY COPY





''ఆనందరావు గారు లేరా?''

''ఆఫీసు కెళ్ళేరు'' అందామె.

బేబి కాఫీ తీసుకొచ్చి యిచ్చింది.

భారతి అందుకుంటూ బేబిని ''పక్కన కూర్చోమ్మా'' అంది.

''నాకు కాలేజి టైమయిందండీ'' అంది బేబి.

''ఏం చదువుతున్నావు?''

''ఇంటర్. వస్తానండి'' అంటూ లేచింది బేబి.

''చూడు బేబి. టిఫిన్ చేయడం మరచిపోకు. జాగ్రత్త!'' అందావిడ బేబిని సాగనంపుతూ.

భారతి ఊహ తారుమారయింది.

పిల్లల్ని అష్టకష్టాలు పెట్టే సవతి తల్లిని చూస్తాననుకుంది తను. కాని... బేబి మొహంలో కాంతి - ఆమె చూపిస్తున్న ఆదరణ చూస్తుంటే తన బిడ్డలు అదృష్టవంతులే అనిపించింది.

''అనూప్ లేడా?''

''పొద్దుటే వెళ్ళేడు''

''ఏం చదువుతున్నాడు?''

''ఇంజనీరింగ్''

''ఇప్పుడు రాడా?''

''సాయంత్రమవుతుంది''

భారతి నిరాశగా నిట్టూర్చింది.

''మీకెంతమంది పిల్లలు''

''ఇద్దరు''

''కనపడరేం?''

''ఇప్పుడు చూశారుగా బేబి. అనూప్ కాలేజికి వెళ్ళేడు'' అందామె చిరునవ్వుతో.

ఆవిడ జవాబు విని త్రుళ్ళిపడింది భారతి.

ఆవిడ భారతి వైపు చూసి చిరునవ్వు నవ్వింది.

''నేను... నేనెవరో....''

''తెలుసు. అర్థం చేసుకున్నాను''

''ఎలా?''

''అనూప్‌కి మీ పోలికలు బాగా వున్నాయి. అంతే కాదు. బేబిని చూసినప్పుడు మీలో ముప్పిరిగొన్న ఆనందాన్ని గమనించేను'' అందామె.

ఆమె సహృదయతకి - తెలివికి భారతి మనసులోనే అభినందించింది.

''నా పిల్లల్ని - మీ పిల్లల్లా చూస్తున్న మీకు కృతజ్ఞతలెలా చెప్పాలో తెలియడం లేదు'' అంది.

''అలా అనొద్దు. వాళ్ళు నా పిల్లలే. వాళ్ళు నన్ను 'అమ్మా' అనే పిలుస్తారు. నాతో బాగా కలిసిపోయేరు'' అందామె.

''మీ పేరు?''

''సావిత్రి''

భారతి ఆమెని తదేకంగా చూసింది.

''మీరు... మీరు సుఖంగానే


### కరిష్మా తగవు

ఎందుకనో ఈ మధ్య కరిష్మాకపూర్ హీరోలందరితో గొడవపడుతోంది. 'లండన్' సినిమా షూటింగ్‌కెళ్ళి తనకు సెపరేట్‌గా బస ఇవ్వలేదని సన్నీడియోల్‌తో గొడవపెట్టుకుంది. ఇప్పటికే ఏ కారణంతోనో గోవిందాతో బెడిసి ఉంది. సంజయ్‌దత్ సరసన అని ఒప్పుకున్న 'రఫ్తార్' సినిమాలో సంజయ్ స్థానంలో సునీల్ షెట్టి వచ్చేసరికి ఆ సినిమాలో నటించడం మానుకునేసరికి సునీల్ కోపంగా ఉన్నాడు... ఇలా హీరోలతో గొడవపడి కరిష్మా ఏం సాధించాలనుకుంటుందో?!

- జె.వి. బాబు




## ఈ మాసం 'హైకూ' లు



ఆకాశానికీ భూమికీ
అందమైన కరచాలనం
ఇంద్రధనుస్సు

- పి.వెం. సుబ్బారాయుడు
(హైదరాబాద్)



షష్ఠ్రుచుల
ఉగాది పచ్చడి
నేషనల్ ఫ్రంట్

- హేమంత్.కె.కె.
(సంగారెడ్డి)


ఈ శీర్షిక క్రింద ప్రచురణార్థం మీరు కూడా ఇలాంటి 'హైకూ'లు రాసి పంపవచ్చు. ప్రచురించే ప్రతి 'హైకూ'కి రూ.10/- పారితోషికం ఉంటుంది. - ఎడిటర్



అత్యధిక చలనచిత్రాలు నిర్మించే 3 దేశాలు వరసగా భారత్, అమెరికా, జపాన్‌లు. కాదిది అసత్యం

# సాక్షరి

**బహుమతి రూ. 50/-**



### ఆధారాలు

**అడ్డం**

1) అరె... టైమైపోయిందే!
3) ఫ్యానే గానీ తెలుగులో తిరగబడింది.
5) పట్టిచెయ్యి
8) జనవరి నెలలో ఒక పంట
10) 'ఇది' పోయాడంటే అశ్చర్యపోయినట్టే
12) తిరగేసి తాగితే కైపెక్కడం ఖాయం
13) వానరం
15) జిత్తులమారి

**నిలువు**

1) ఇతని అడ్రస్ - కేరాఫ్ వల్ల కాదు
2) నాన్న
4) ఇలా అన్నా ఫ్రెండే!
6) మాట్లాడేవాడు తిరగబడ్డాడు
7) ఇంద్రధనుస్సు
9) 'కొత్త'కి 'కోట' చేరిస్తే వచ్చే ఊరు
11) సువాసనలు వెదజల్లే ఓ మృగం దీర్ఘాన్ని కోల్పోయి చెల్లాచెదురైంది.
14) పిచ్చిలాంటిదే!

ఈ పిజిల్‌లోని ఇదే పేజీపై పూర్తి చేసి వేరే కాగితంపై మీ చిరునామా రాసి జతచేసి, ఈ సంచిక విడుదలైన పదిహేను రోజుల్లోగా మాకు అందేలా పంపండి. ఆల్ కరెక్ట్‌గా రాసిన వారికి రూ.50/- బహుమతి. - ఎడిటర్

ఉన్నారా?'' అనడిగింది తడబడుతూ.

ఆమె నవ్వింది. ''సుఖమంటే... మీ దృష్టిలో ఏమిటి? కొందరికి కూడు, గుడ్డ - నీడ ఉండటమే సుఖం. కొందరికి నగలు, చీరలు, భర్త చెప్పిన మాట వినడం సుఖం. మరికొందరికి వాళ్ళ వ్యక్తిత్వం నిలబడటం సుఖం. ఇందులో ఏ సుఖం గురించి అడుగుతున్నారు?''

భారతి ఆమెనం తెల్లబోయి చూసింది.

'' ఆయన నాకు తిండి, బట్ట యిస్తున్నారు. మా నాన్న బీదవాడు కట్నం యిచ్చుకోలేకపోయేడు. ఒకసారి పీటల దాకా వచ్చిన పెళ్ళి చెడిపోయింది. నాకు పెళ్ళే కాదనుకున్నారు. నాకు ఇన్ని మైనస్ పాయింట్లున్నాయి. అందుకే... నన్ను పెళ్ళిచేసుకున్న ఆనందరావు గారి పట్ల కృతజ్ఞతగా వుంటున్నాను'' అంది సావిత్రి.

''అనూప్‌ని చూడాలని వుంది''

''వస్తాడు. వచ్చేస్తాడు. వంట చేస్తాను భోంచేసి వెళ్దురు గాని'' అంది సావిత్రి.

''వద్దు''

సావిత్రి ఆమెకేసి నిశితంగా చూసింది.

''కోపమా?''

''ఎందుక్కోపం! నా బిడ్డల్ని నీ బిడ్డలుగా చేసుకున్నావు. వాళ్ళని తల్లినే మరచి పోయేట్లుగా చేసేవు. నీకెలా కృతజ్ఞతలు చెప్పుకోవాలో తెలియడం లేదు'' అంది భారతి కన్నీళ్ళతో.

''బాధపడకండి. వాళ్ళూ వీళ్ళూ చెప్పగా మీ కథ విన్నాను. నాకూ చాలా



**మార్పు**

పోలీస్ స్టేషన్‌లో...

'' ఇప్పటికే నీకెన్నోసార్లు చెప్పాను. ఈసారి గాని దొంగతనం చేశావో... నిన్నేం చేస్తానో చూస్కో'' కోపంగా అన్నాడు ఎస్సై.

''సర్లెండి. ఈసారి మరో పోలీస్‌స్టేషన్ పరిధిలో దొంగతనం చేస్తాను'' తాపీగా చెప్పాడు దొంగ.

- పి. వెంకట సుబ్బారాయుడు (హైదరాబాద్)

బాధనిపించింది. ఆడబ్రతుకులంతే. ఒక వయసొచ్చేసరికి కన్న తండ్రే ఆడపిల్ల బరువనుకుంటాడు. అదే మగవాడు విచ్చలవిడిగా తిరుగుతూ, డబ్బు తగలేస్తున్నా భరిస్తాడు. ఈ లోకంలో మగవాడికో ధర్మం, ఆడదానికో ధర్మం''

భారతి లేచి నిలబడింది.

''వెళ్ళిపోతున్నారా?''

''మళ్ళీ వస్తాను. నాకు అనూప్‌ని చూడాలని వుంది'' అంది భారతి.

భారతి గుమ్మం దాటుతూ వుండగా... సావిత్రి 'అక్కయ్యా' అని పిలిచింది.

భారతి ఆమె వైపు విస్మయంగా చూసింది.

''పిల్లల్ని మీరు... తీసికెళ్ళి పోతారా?''

ఆమె కళ్ళలో తడి మెరుస్తోంది.

భారతికేం జవాబు చెప్పాలో తోచలేదు.

''ఇన్నాళ్ళూ లేని పిచ్చితో పిచ్చాసుపత్రిలో మగ్గేను. పిల్లలకి దూరమై మానసిక క్షోభననుభవించేను. ఇప్పుడయినా నా పిల్లలతో వుండాలనుకోవడంలో స్వార్థముందంటావా?''

భారతి ప్రశ్నకి సావిత్రి చలించింది.

''ఛ! అలా అనడం లేదు. ఊరికే... అడిగేను'' అంది తడబాటుగా.

''అనూప్ వస్తే నేనొచ్చేనని చెప్పు. వాడికి కాస్త నేను గుర్తుండి వుంటాను. నేను జుబ్లీహిల్స్‌లో వుంటున్నాను'' అంటూ ఎడ్రస్ చెప్పింది భారతి.

సావిత్రి తలపంకించింది.

భారతి కారెక్కగానే కారు ముందుకి సాగిపోయింది.

★★★

సాయంత్రమవుతోంది.

భారతి సోఫాలో అలానే నిస్త్రాణగా కూర్చుంది.

కిటికిలోంచి రాళ్ళ వెనుక అస్తమిస్తున్న ఎర్రని సూర్యబింబపు కాంతికి వాతావరణమంతా ఎర్రబారింది.

మనసంతా సావిత్రే ఆక్రమించుకుంది.

మనదయితేనే ప్రేమించాలన్న సిద్ధాంతమున్న స్వార్థపరుల మధ్య ఇలాంటి స్త్రీలు కూడ వుంటారా? ఆమె సవతి తల్లిలా ప్రవర్తించి వుంటే తన పిల్లలు తన దగ్గర కొచ్చేసేవారు.. కాని... ఇప్పుడు తనకి అడగాలంటేనే ఏదో తప్పు చేసినట్లుగా వుంది.

భారతి తన చికాకుని అ కోడానికి అక్కడున్న పేపర్లు తిరగే హెడ్‌లైన్సన్నీ అరాచకాలే. వ పాతర్ల పేలుళ్ళు, బస్సు లారీ ఢీ వంది ఊచకోత! ఎమ్మెల్యేల ఫిరాయింపులు చిరాగ్గా పేజీ తి ఒక గొప్ప దర్శకుడి సొంత పార్టీ ప్రాతిపదికతో అతని స్వంత జ బలప్రదర్శన. భారతి నవ్వుకుం

ఈ రోజున రాజకీయ నాయ సంఘసేవ చేయాల్సిన పని నటుడిగా పొందిన గ్లామర్‌ని వయసులో ఎన్‌కేష్ చేసుకుని అ కుర్చీలెక్కుతున్నారు. అప్పు ఇప్పుడూ ఎప్పుడూ సంపాదనే.

''హోం మినిస్టరుగార వున్నారా?'' అనడిగింది తనకి తెచ్చిస్తున్న వంటమనిషిని.

''ఉన్నారండి. ఈ వేళ ప గారు పార్టీ యెడతన్నారు క ఆరొచ్చి ఈర్ని కలిసేరంట. ఏం గొడవలుగా వున్నాయంట అన్నాడు వంటమనిషి.

''పరమేశం ఎవరు?''

''అయ్యబాబో అరు తె బోల్డన్ని సినిమాలు తీసేరు సినిమాలన్నిట్లోనూ ఈరోగారి పెళ్ళాలుంటారండి. అన్నీ రోజులాడినయ్యే. ఈ మజ్జెందుక అన్నీ ప్లాపులే కదాండీ! అర ఎడతన్నారుగా. వచ్చే ఎల నిలబడతారంటండి'' అన్నాడు మనిషి.

భారతి తల పంకిస్తూ మ తిప్పింది.


'హోం మినిష్టరుకి - సి. రగులుతున్న విబేధాలు' అ ఆసక్తిగా చదివింది. సి.య కులం వాళ్ళని అందలాల ఇతరుల్ని చిన్న చూపుతో చూ బాధపడిన శాసన సభ్యుల మినిష్టరుకి విన్నవించుకోవ సి.యం. గుర్రుగా వున్నారు మినిష్టరు నవనీతరావు ఈ వి సి.యం.తో తలపడ సిద్ధపడుతున్నట్లు భోగట్టా' అ


భారతి పేపరు పక్కక గుమ్మం వైపు చూసింది. ఎ ఇరవై సంవత్సరాల యు నిలబడి వున్నాడు.


పెద్ద పెద్ద కళ్ళతో న మీసాలతో, తెల్లని ఛాయతో


జీవన సత్యం ఆశలకు శక్తి సామర్థ్యాలకు ఉన్న తేడాని గుర్తించిన వాడు సుఖపడతాడు. - గోథే


# భావం మీది - బొమ్మ మాది





డియర్ రీడర్స్! మీలో అనేకమందికి బొమ్మలు గీయటం రాకపోయినా, కార్టూన్లకు ఐడియాలు మాత్రం వస్తూండవచ్చు. అలాంటి వారిని 'కార్టూనిస్ట్'లుగా మలచడానికే ఈ 'భావం మీది బొమ్మ మాది' అనే శీర్షిక! మీకొచ్చిన ఐడియాలను మాకు రాసి పంపితే చాలు - బొమ్మ బాధ్యత మేమే వహించి మిమ్మల్నో కార్టూనిస్ట్‌గా మార్చేస్తాం. ఎంపికైన ప్రతి భావానికీ తగు పారితోషికం ఉంటుంది.

- ఎడిటర్

# ఉగాది నవ్వులు

**ప్రతాప వెంకట సుబ్బారాయుడు**
(హైదరాబాద్)



### అప్రమత్తం

''మీరంతా అప్రమత్తంగా వుండండి'' అన్నాడు మిలటరీ అధికారి.

''యుద్ధమొస్తోందా?'' అడిగారు సోల్జర్స్.

''కాదు... ఉగాది పచ్చడితో మా ఆవిడొస్తుంది'' తాపీగా చెప్పాడా అధికారి.



### భయం

''ఆ గంగమ్మని తెమ్మంటే ఉత్తచేతుల్తో వచ్చారేం?'' యముడు కోపంగా అన్నాడు భటుల్తో.

''ఆవిడ చేతిలో ఉగాది పచ్చడి గిన్నె ఉంది... పెడుతుందని భయమేసి...''

### చేదు ఒక్కటే...



సురేష్ రమేష్‌తో -

''ఉగాది పచ్చడిలో షడ్రుచులుంటాయా? ఏమో నాకు పెళ్ళి చేసుకున్నప్పటి నుండి చేదు ఒక్కటే తెలుస్తోంది..''

### ప్రేమ



''ఆ రాజాది నిజమైన ప్రేమ కాదే'' అంది ఉమ.

''ఏం?'' అడిగింది రమ.

''నా కోసం ప్రాణం తీసుకోవడానిక్కూడా వెనుకాడనన్నాడా? కానీ నేనిచ్చిన ఉగాది పచ్చడి మాత్రం ససేమిరా తిననన్నాడే!''



### అందుకేనా?

ఓ భర్త (భార్య వంక దీనంగా చూస్తూ)

''నాకు ఎల్. ఐ.సి. పాలసీ వుందనే కదా లక్ష్మీ... నా చేత ఉగాది పచ్చడి బలవంతంగా తినిపిస్తున్నావు....''

ఉన్నాడేంటబ్బా?' అన్న సందేహమొచ్చిన దానికి మళ్లే అన్నమాట!

''ఏమన్నాను?... ఓ... అదా? సారీ వదినా! ఎవరైనా సరే కుదిరిన పెళ్ళి సంబంధాల్ని చెడగొట్టాల్సి వస్తే సాధారణంగా ఇలా పాత ప్రేమలేఖల్ని ఉపయోగిస్తుంటారు కదా... అందుకని అలా అనేశానే తప్ప, తను నాకసలు ప్రేమలేఖలే రాయలేదన్న సంగతి గుర్తుకు రాలేదా సమయంలో. ఏంటో, అంతా కన్‌ఫ్యూజన్‌గా ఉంది... మెదళ్ళో ఫ్యూజ్ తెగిపోయినట్టుగా ఉంది...'' అన్నాడు ప్రేమారావ్ తెగ సిగ్గుపడిపోతూ.

ప్రేమ పిచ్చిదో, లేక పిచ్చివాళ్ళే ప్రేమిస్తారో, లేక ప్రేమించిన వాళ్ళకే పిచ్చెక్కుతుందో... ఏమీ అర్థం కాలేదు వెంకటలక్ష్మికి. క్షణకాలం పాటు మరిది కేసి అయోమయంగా చూస్తూండిపోయింది.

ఆ మీదట తేరుకుని అడిగింది. ''నీ ఆరోగ్యం బాగానే ఉంది కదూ?...''

'అంటే?' అన్నట్టుగా చూశాడు ప్రేమారావ్.

''ఏంలేదు... నీకు బట్టలు చింపుకోవాలనీ, జుత్తు పీక్కోవాలనీ, చిన్న కట్‌డ్రాయర్ మాత్రమే వేస్కుని నడిరోడ్డులో పిల్లిమొగ్గలు వెయ్యాలనీ... ఇలాంటి చిత్రమైన కోరికలేమైనా కలుగుతున్నాయా?''

''అబ్బే లేదే?...'' వదినగారి ఆంతర్యమేమిటో అర్థంగాక, నుదురు చిట్లించాడు ప్రేమారావ్.

''పోనీ గత జన్మలో నువ్ మహమ్మద్ - బిన్ - తుగ్లక్‌వనో, నెపోలియన్ బోనపార్టె వనో... అలాంటి ఆలోచన్లేమైనా వస్తున్నాయా?''

''అబ్బే లేదే'' అంటూ మళ్ళీ ఆ నాలుగక్షరాలనే వల్లించాడు.

''అయితే నీకు పిచ్చిపట్టలేదన్నమాట'' అని సంతోషాన్ని వ్యక్తం చేసి - ''చూడు ప్రేమా! కుదిరిన సంబంధాన్ని చెడగొట్టడానికి ప్రేమలేఖలే ఉండాల్సిన పన్లేదు! మన బుర్రలో మెదడుండాలే గానీ ఏమైనా చెయ్యొచ్చు...'' అంది వెంకటలక్ష్మి.

'నువ్వెంత మంచిదానివి వదినా! నాకు పిచ్చిపట్టలేదని నిర్ధారణ అయినందుకు ఎంత సంతోషిస్తున్నావు? జన్మజన్మలకీ నువ్వే నాకు వదినగా పుట్టాలి!' అనుకున్నాడు ప్రేమారావ్ మనసులో సంతోషంగా.



### పోలిక

''మీ బాబు అచ్చు గుద్దినట్టు సినిమా హీరో అమితాబ్ బచ్చన్‌లా వున్నాడే'' అంది పక్కింటి తాయారు, పార్వతితో.

''ష్.... గట్టిగా అరవమాకు! మా ఆయన అసలే అనుమానపు పీనుగ'' అంది పార్వతి కంగారుగా.

- యన్. రామస్వామి
(పెనుకొండ)

